


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com ఆదివారం 28- జనవరి- 2024







POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU MEDIA HOUSE
Complete Cinema Package
WITH BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
amazon prime video hungama MX PLAYER airtel xstream Vi
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper






ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 28- జనవరి- 2024


## 'హను-మాన్' అద్భుత విజయం ప్రేక్షకులందరిది: గ్రాటిట్యూడ్ మీట్ లో హను-మాన్ టీం



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. యంగ్ హీరో తేజ సజ్జ కథానాయకుడిగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాటిట్యూడ్ మీట్ ని నిర్వహించింది.గ్రాటిట్యూడ్ మీట్ లో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా నన్ను ప్రోత్సహించిన అమ్మానాన్నలకు కృతజ్ఞతలు. నిరంజన్ గారు లాంటి నిర్మాత దొరకడం మా అదృష్టం. చాలా గ్రాండ్ గా అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లడాని సపోర్ట్ చేశారు. నేను తేజ చాలా కాలంగా ప్రయాణిస్తున్నాం. తేజ చాలా మంచి యాక్టర్. చాలా కష్టపడి ఈ సినిమా కోసం పని చేశాడు. తను చాలా పరిణతి గల వ్యక్తి. ఈ సినిమాకి తేజ పర్ఫెక్ట్ యాప్ట్ ని విడుదలకు ముందు చెప్పాను. ఇప్పుడు చూసి ప్రేక్షకులు అదే మాట చెప్పడం ఆనందంగా వుంది అన్నారు.

## బాబీ డియోల్ బర్త్ డే సందర్భంగా 'కంగువ' నుంచి ఉధిరన్ క్యారెక్టర్ లుక్ రిలీజ్



నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ సినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తు న్నాయి. దిశా పటానీ హీరోయిన్ గా నటిస్తోంది. చారిత్రక నేపథ్య ంతో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ శివ రూపొందిస్తున్నారు. పాన్ వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ఉధిరన్ అనే పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నారు బాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ బాబీ డియోల్. ఇవాళ బాబీ డియోల్ బర్త్ డే సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఆయన క్యారెక్టర్ ఉధిరన్ లుక్ రిలీజ్ చేశారు.

## "హ్యాపీ ఎండింగ్" క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్



- దర్శకుడు కౌశిక్ భీమిడి

'మహాభారతం చదివినప్పుడు అందులో శాపాల నేపథ్యంలో కథల గురించి తెలుసుకున్నా. అలాంటి ఓ శాపాన్ని ఈ తరం యువకుడు ఎదుర్కొంటే ఎలా ఉంటుందనే ఆలోచన నుంచే 'హ్యాపీ ఎండింగ్' సినిమా కథ పుట్టింది' అన్నారు కౌశిక్‌భీమిడి. ఆయన దర్శకత్వంలో యష్ పూరి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది.ఈ సందర్భం గా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో దర్శకుడు కౌశిక్ భీమిడి మాట్లాడుతూ 'దర్శకుడిగా నాకిది తొలి చిత్రం. టాలెంటెడ్ టీమ్‌తో సినిమా చేశాను. పురాణాల నేపథ్యం నుంచి తీసుకున్న కాన్సెప్ట్ కాబట్టి మేకింగ్ మాత్రం నేటి ట్రెండ్‌కు తగినట్లుగా ఉండాలనుకున్నా. అప్పుడే నేటి యూత్‌కు సినిమా రీచ్ అవుతుందనిపించింది. ఇదొక రొమాంటిక్ డ్రామా. హీరోకు శాపం వల్ల అతని జీవితం ట్రాజెడీగా అనిపిస్తుంది కానీ చూసే ఆడియెన్స్‌కు మాత్రం నవ్వు తెప్పిస్తుంది. శాపానికి గురైన యువకుడు ప్రేమలో పడితే ఎలా ఉంటుందనే అంశం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ సినిమాలో రొమాన్స్ కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. ఎక్కడా అసభ్యత లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ చూసే విధంగా తెరకెక్కించాం. ట్కాక్లైమాక్స్‌లో హీరో శాపవిముక్తుడు కావడంతో కథ సుఖాంతమవుతుంది' అన్నారు.





ఆడియో రైట్స్ కొనబడును

Contact : 8019014080

rambabumediahouse@gmail.com